గురువారం
19 మార్చి 2026
సంపుటి: 02 సంచిక:358
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

RNI No. APTEL/2008/24928Postal
Registration No.: VZM/22/2020-2022
Period of Renewal




## భవ్యకి కేంద్ర క్యాబినేట్ ఆమోదం



2 లో

## హోర్ముజ్ వద్ద 2,200 బంకర్ బస్టర్ల దాడి



2 లో

# వికలాంగులకు అండగా ఉంటాం

### సిఎం చంద్రబాబు మంగళగిరిలో 'దివ్యాంగుల శక్తి' ప్రారంభం



గుంటూరు, : వికలాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం అప్పులు చేసినా, కేంద్రం నుంచి నిధులు తెచ్చినా పేదల సంక్షేమం కోసమేనని తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో బుధవారం ఆర్‌టిసి బస్సుల్లో వికలాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌తో కలిసి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం మంగళగిరి బస్ స్టేషన్ నుంచి పెనుమాక వరకు వికలాంగులతో కలిసి వారు ముగ్గురూ పయనించారు. ఆ తర్వాత క్యాంపు కార్యాలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వారితో కొద్దిసేపు సమావేశమై యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి వారితో కలిసి భోజనం చేశారు. ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంపై ముఖ్యమంత్రికి వికలాంగులు ధన్యవాదాలు తెలిపారు. వికలాంగులతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ వికలాంగుల శక్తిని ప్రపంచానికి చాటేలా, ఆత్మస్థైర్యంతో పని చేసేలా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా వికలాంగులకు ఆత్మగౌరవం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. సాధికారత సాధించడానికి, గౌరవాన్ని మరింత పెంచడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, భవిష్యత్తులోనూ వారిని ఆదుకునేలా మరిన్ని ఆలోచనలు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఆసక్తి ఉన్న వికలాంగులకు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చి జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వెళ్లేలా ప్రోత్సహిస్తామని

వివరాలు2లో..

# బరాబర్ తొక్కుకుంట వస్తా

**2029లో అధికారం మళ్లీ కాంగ్రెస్‌కే**
**2034 వరకు మేమే అధికారంలో ఉంటాం**
**సభకు రాకుండా ప్రతిపక్ష నేత నియంత పోకడ.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు**
**నాలాలపై నిర్మాణాలను నిర్దాక్షిణ్యంగా కూల్చాలని గతంలో కేసీఆరే చెప్పారు**
**హిల్ట్ పాలసీపై ఎలాంటి దర్యాప్తుకైనా సిద్ధమే: అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, : ప్రభుత్వ ఆలోచనలు, ఆకాంక్ష లను ప్రతిబింబిస్తూ రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని నొక్కి చెబు తూ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అసెంబ్లీలో చేసిన ప్రసంగం చరిత్రాత్మకని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సభ లో గవర్నర్ ప్రసంగానికి ప్రతిపక్షం హుం దాగా ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించామని.. కానీ, వారు అహంకారం దోర ణిని ప్రదర్శించారని మండిపడ్డారు.ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ ఇంతకాలం రూ. కోటి 6 లక్షల జీత భత్యాలు తీసుకుని సభకు మాత్రం రావడం లేదని దుయ్యబట్టారు. 'కేసీఆర్ ఇప్పటికైనా

వివరాలు2లో..

# ప్రజా ప్రాముఖ్య సమస్యలపై చర్చ అవసరం


**అందుకనుగుణంగా సమావేశాల రోజుల సంఖ్యను పెంచాలి -రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే**



న్యూఢిల్లీ బ్యూరో : సభా కార్యకలాపాల నిర్వహణ నియమాలను సమీక్షించాలని రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తెలిపారు. బుధవారం రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న 59 ఎంపిలకు వీడ్కోలు పలికే ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రాముఖ్యత ఉన్న సమస్యలను లోతుగా చర్చించేందుకు వీలుగా సభ మరిన్ని సమావేశాలు నిర్వహించాలని కోరారు. ప్రజలకు సంబంధించిన సమస్యలపై చర్చలు జరపాలని, అందుకోసం సభ సమావేశాల సంఖ్యను పెంచాలని అన్నారు. 'పేదలు, సమాజంలోని అణగారిన వర్గాలు, రైతులు, కార్మికుల ప్రయోజనాలకు సంబంధించిన సమస్యలపై చర్చించడానికి మరింత అవకాశం ఉండాలి. తరచూ, మేము ఈ సమస్యలను లేవనెత్తినప్పుడు అధికార పార్టీ దానిని విమర్శగా భావించి, కనీసం వినకుండానే ఖండించడం ప్రారంభిస్తుంది. అయితే ప్రభుత్వం ప్రజల ఆందోళనలను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి' అని అన్నారు. చట్టాల రూపకల్పనలో ప్రతిపక్ష సభ్యులు పాల్గొనేందుకు ఏ ఆటంకం కలిగినా అది పార్లమెంట్ వ్యవస్థను బలహీనపరుస్తుందని అన్నారుమాతో ప్రేమ.. మోడీతో పెళ్లిరాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడను ఉద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు. 'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోడీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారురాజకీయాల్లో ఫుల్‌స్టాప్‌లు ఉండవు : ప్రధాని మోడీరాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధాన మంత్రి

వివరాలు2లో..

## బెంగాల్‌లో 13మంది ఐఎఎస్ అధికారుల బదిలీ




2 లో

# గుజరాత్‌కు చేరిన జగ్‌లాడి

### క్షేమంగా వచ్చిన భారత్ నావికులు




న్యూఢిల్లీ, మార్చి 18: మధ్యప్రాచ్య ఉద్రిక్తతల నడుమ భారత చమురు ట్యాంకర్ 'జగ్ లాడ్కి' గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా బుధవారం చేరుకుంది. ఈ నౌక యూఏఈ ఉత్పత్తి చేసే ముర్బన్ క్రూడ్ గ్రేడ్‌కు చెందిన సుమారు 80,800 టన్నుల ముడి చమురును భారత్‌కు తీసుకువచ్చింది. ఈ ట్యాంకర్‌తో పాటు అందులోని భారతీయ నావికులందరూ గుజరాత్ పోర్టుకు క్షేమంగా చేరుకున్నారగల్ఫ్ దేశమైన యూఏఈలోని ఫుజైరా పోర్టుపై దాడి జరిగి, అక్కడి కొన్ని చమురు కార్యకలాపాలు కొద్దిసేపు నిలిచిపోయిన ఒక రోజు తర్వాత, ఈ ముడి చమురు ట్యాంకర్ ఆదివారం

వివరాలు2లో..




## విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభం



2 లో

# ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి హతం

**మా సైన్యం దాడుల్లో ఇస్మయిల్ ఖతీబ్ మృతి చెందాడన్న ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్**
**ఆయన మరణాన్ని ధ్రువీకరించని ఇరాన్**



టెహ్రాన్/టెలీ అవీవ్, మార్చి 18: అమెరికా ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగు తున్న యుద్ధంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీఖమేని మృతి తర్వాత ఇరాన్‌కు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. టెహ్రాన్ పై మంగళవారం రాత్రి ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మయిల్ ఖతీబ్ మృతి చెందారని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ బుధవారం ప్రకటించారు. ఇరాన్ సీనియర్ అధికారులు ఎవరినైనా సరే ఎలాంటి అదనపు అనుమతులూ అవసరం లేకుండా హంతం చేయా లని మిలిటరీకి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహు

వివరాలు2లో..



## గుజరాత్‌కు చేరిన జగ్‌లాడి

**మొదటి పేజి తరువాయి**

యుూఏఈ నుంచి సురక్షితంగా బయలుదేరి, బుధవారం గుజరాత్‌కు చేరింది. అంతకుముందు సోమవారం, ఎల్పిజీ ట్యాం కర్ 'శివాలిక్', మంగళవారం, సుమారు 46,000 మెట్రిక్ టన్నుల ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ) ట్యాంకర్ 'నందా దేవి' గుజరాత్‌కు చేరిన విషయం తెలిసిందే.

## ప్రజా ప్రాముఖ్య సమస్యలపై చర్చ అవసరం

**మొదటి పేజి తరువాయి**

మోడీ మాట్లాడుతూ, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. పార్లమెంటును ఒక బహిరంగ విశ్వవిద్యాలయంగా పేర్కొంటూ పదవీ విరమణ చేసిన ఎంపిలు తమ జీవితాల్లో చురుగ్గా ఉండాలని కోరారు. హెచ్‌డి దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన ఎంపిలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు.

## బెంగాల్‌లో 13మంది ఐఎఎస్ అధికారుల బదిలీ

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌కు చెందిన 13మంది ఐఎఎస్ అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ బుధవారం ఆదేశించింది. పలువురు జిల్లా మేజిస్ట్రేట్‌లను నియమించడంతో పాటూ వారికి జిల్లా ఎన్నికల అధికారులు (డిఇఓ) గా, ఎన్నికల పరిశీలకులుగా కీలకమైన బాధ్యతలు అప్పగించింది. కోల్‌కతా మున్సిపల్ కమిషనర్‌గా, కోల్‌కతా ఉత్తర డిఇఓగా స్మితా పాండేను, రణధీర్ కుమార్‌ను కోల్‌కతా దక్షిణ డిఇఓగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇంకా పలువురు నియామకాలకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలు స్వేచ్ఛ గా, సక్రమంగా జరిగేలా చూడడంలో వీరు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొంది. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపింది. రూ.42.65కోట్ల విలువ చేసే నగదు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఇసి బుధవారం ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల నేప థ్యంలో ఎన్నికల వయ పర్యవేక్షణా కార్యకలాపాల్లో భాగంగా వీటిని స్వాధీనపరుచుకున్నట్లు తెలిపింది. రూ.2.88కోట్ల విలువైన మాదకద్రవ్యాలు, రూ.16.42కోట్ల విలు వైన ఆభరణాలు, ఉచితాలుగా పంచిపెట్టే వస్తువులు, లిక్కర్ వంటివి వున్నాయని తెలిపారు.

## వికలాంగులకు అండగా ఉంటాం

**మొదటి పేజి తరువాయి**

తెలిపారు. వికలాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులని, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లని పేర్కొన్నారు. గతంలో చేయూత కార్యక్రమం ద్వారా వికలాంగులకు సహాయం చేశామని, ట్రైసైకిళ్లతోపాటు టూ వీలర్లు అందించామని గుర్తు చేశారు. పింఛను కింద రూ.6 వేలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని తెలిపారు. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే వారికి రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామని వివరించారు. ప్రస్తుతం ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, ఐదు రకాల బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామన్నారు. మహిళల కోసం తెచ్చిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయని తెలిపారు. వికలాంగుల సమస్యలపై పోరాడుతున్నారంటూ మంద కృష్ణమాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరరావులను అభినందించారు.

# హోర్ముజ్ వద్ద 2,200 బంకర్ బస్టర్ల దాడి

టెహ్రాన్, మార్చి 18: యుూఎస్ ఇరాన్ మధ్య యుద్ధం భీకరంగా జరు గుతోంది. దీంతో పశ్చిమాసియాలో తీవ్రఉద్రిక్తతలు రోజూ విజృంభిస్తూనే ఉన్నాయి. ఇంధన రవాణాకు జీవనాడి అయిన హో ర్ముజ్ జలసంధిని తన గుప్పిట్లో పెట్టుకున్న ఇరాన్‌ను అడ్డుకునేందుకు అమెరికా బుధవారం భీకర దాడులు చేసింది. ఈ జలసంధి సమీపంలోని భూగర్భ క్షిపణి స్థావరంపై 2,200 కిలోల బంకర్ బస్టర్ల బాంబుల వ ర్షం కురిపించింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. హోర్ముజ్ జలసంధికి సమీపంలోని ఇరాన్ క్షిపణి స్థావరాల్లో ఉన్న యాంటీ-షిప్ క్రూజ్ క్షిపణులఅంతర్జాతీయ సముద్ర రవాణాకు ముప్పు గా మారాయని, అందుకే ఈ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్నామని యుూఎస్ సెంట్రల్ కమాండ్ 'ఎక్స్' ఖాతాలో పేర్కొంది. దీంతో భారీ లోతులో ఉన్న లక్ష్యాలను ఢీకొనేలా 5వేల పౌండ్ల (దాదాపు 2200 కిలోలకు పైమాటే) శక్తిమంతమైన బంకర్ బస్టర్ బాంబులతో విజయవంతంగా దాడులు చేశామని వెల్లడించింది. ఇరాన్ తీర రక్షణ నెట్‌వర్క్‌లో భాగమైన ఆయుధ నిల్వలు, క్షిపణి ప్రయోగ కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నట్లు అమెరికా చెప్పింది. హోర్ముజ్‌లో ఇంధన రవాణా నిరంతరాయంగా జరగాలంటే ఈ నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేయాల్సిన అవసరం ఉందని అగ్రరాజ్యం భావిస్తోందితద్వారా ఈ జలసంధి మార్గంలో వెళ్లే నౌకలపై ఇరాన్ దాడులు చేయకుండా అడ్డుకుంటామని తాజా చర్యతో అమెరికా చెప్పినట్లుంది. హోర్ముజ్ జల సంధికి యుద్ధ నౌకలను పంపడానికి నాటోతో పాటు మిత్రదేశాలు నిరాకరించాయని అమెరికా అధ్యక్షు డు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. సహాయం చేసినప్పటికీ తమకు మద్దతు రావడం లేదని ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. తర్వాత కొద్ది గంటల్లోనే ఈ దాడి జరగడం గమనార్హం. ఇదిలా ఉండగా.. అణు ఆయుధాల అభివృద్ధి దిశగా తాము సాగుతున్నామన్న అమెరికా ఆరోపణలను ఇరాన్ ఖండించిందితమ అణు కార్యక్రమం పూర్తిగా శాంతియుత అవసరాలకే పరిమితమని స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ నెలలుగా ఒత్తిడి తీసుకువస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ యుద్ధ నిర్ణయాన్ని ముందుకు నెట్టినట్లు అంతర్జాతీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే సాధారణంగా బంకర్ బస్టర్ బాంబులను భూగర్భంలో ఉండే లక్ష్యాలను ధ్వంసం చేసేందుకు వినియోగిస్తారు. 2022 నాటి నివేదికల ప్రకారం.. ఈ బాంబును తయారుచేసేందుకు ఒక్కోదానికి 2.88లక్షల డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.2.6కోట్లు) ఖర్చవుతుందని అంచనా వేశారు. గతేడాది ఇరాన్ అణు కేంద్రాల ను టార్గెట్ చేసుకున్నప్పుడు అమెరికా ఈ బంకర్ బస్టర్లను ప్రయోగించింది. అయితే, నాటి దాడుల్లో 30వేల పౌండ్ల (13,600 కిలోల) బంకర్ బస్టర్ బాంబులను అమెరికా ఉపయోగించిం

# భవ్యకి కేంద్ర క్యాబినేట్ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 18 : ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణ యాలు తీసుకుంది. బుధవారం కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. కొత్తగా భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన (భవ్య) పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద 33,600 కోట్ల రూపాయల ఖర్చుతో 100 ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయనున్నారు100నుంచి 1000 ఎకరాల పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో భవ్య ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటు జరగనుంది. ఎఫ్సీఆర్ఏ సవరణ బిల్లుకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించింది.

భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడమే ఈ పథకం లక్ష్యమన్నారు. అలాగే యూపీలో బారాబంకి నుంచి బహరాజ్ వరకు 101 కిలోమీటర్ల పొడవైన నాలుగు లైన్ల యాక్సిస్ కంట్రోల్ జాతీయ రహదారి నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.ఈ జాతీయ రహదారి నిర్మాణానికి రూ.6,969 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది. ఇక పత్తి గిట్టుబాటు ధరల నిధికి రూ. 1,718 కోట్ల రీయింబర్స్ మెంట్ కి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2023-24 పత్తి సీజన్ లో ఎంఎస్పీ కోసం సీసీఐకి కేటాయింపునకు కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. మార్కెట్ ధరల్లో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా కేంద్రం భరోసా కల్పించింది.

# విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభం

-న్యూఢిల్లీ : విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభిస్తామని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. బుధవారం లోక్ సభలో వైసిపి వైఎస్ అవినాష్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. వైజాగ్‌లోని ముడసర్లోవ వద్ద 52.2 ఎకరాల భూమిని ఆగస్టు 2024లో రాష్ట్ర ప్రభుత్వం రైల్వే శాఖకు అప్పగించిందని తెలిపారు. సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి రూ.106.89 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. 2025 జనవరిలో జోన్‌కు శంకుస్థాపన చేశామని, ప్రస్తుతం ప్రధాన కార్యాలయ భవనం పునాది పనులు పూర్తి అయ్యాయని అన్నారు.

జోన్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు వివిఎంఆర్డిఎ భవనం "ది డెక్" సిద్ధం అయిందని, త్వరలోనే అక్కడి నుండే కార్యకలాపాలు జరుగుతాయన్నారు. జోన్ కోసం జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకం పూర్తి అయిందని చెప్పారు. "పునాది పనులు పూర్తయ్యాయి, మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.55.0 కోట్లు కేటాయించం. ఇప్పటివరకు రూ.32.31 కోట్లు వ్యయం జరిగింది. అదనంగా, అనుబంధ పనులు, నివాస వసతి తదితరాల నిర్మాణ నిమిత్తం సుమారు రూ.157.93 కోట్ల విలువైన పనులు కూడా మంజూరు చేశాం" అని మంత్రి వెల్లడించారు.

# ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి హతం

**మొదటి పేజి తరువాయి**

పూర్తి అభయం, స్వేచ్ఛ ఇచ్చినట్టు ఆయన తెలిపారు.అయితే ఇస్మయిల్ ఖతీబ్ మృతి వార్తలను ఇరాన్ ఇంకా ధ్రువీకరించలేదు. ఇస్మయిల్ ఖతీబ్ మృతికి ఒక రోజు ముందే ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ సైతం ఇజ్రాయెల్ దాడుల్లో మరణించారు. ఆయనతో పాటు ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కోర్(ఐఆర్జీసీ) పారామిలిటరీ దళం 'బసిజ్ ఫోర్స్' కమాండర్ గోలం రెజా సోలేమానీ, పెద్ద సంఖ్యలో మిలిటరీ ఉన్నతాధికా రులు తమ దాడుల్లో మృతిచెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. దీంతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల్లో ఒక పక్క కీలక నేతలు ఒక్కొక్కరు మరణిస్తుండడంమరోపక్క ఆ దేశ ఆర్థిక శక్తిగా ఉన్న ఇంధన, క్షిపణులు, సైనిక స్థావరాలు ధ్వంసం కావడంతో ఇరాన్‌కు కోలుకోలేని దెబ్బ తగులుతోంది. అయితే ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఆదేశంలోని 100 లక్ష్యాలను లక్ష్యంగా చేసుకున్నట్టు ఇరాన్ తెలిపింది. ఉద్రిక్తతలను తగ్గించే ప్రతిపాదనను ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తిరస్కరించారు. శాంతికి ఇది సమయం కాదని, పరాజయాన్ని అంగీకరించి నష్టపరిహారం ఇచ్చేంత వరకూ అమెరికా, ఇజ్రాయెల్‌తో శాంతి కుదరదని హెచ్చరించారు.ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీని ఎక్కడున్నా వెతికి పట్టుకొని చంపేస్తామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) వార్నింగ్ ఇచ్చింది. ఇజ్రాయెల్‌కి ముప్పు కలిగించే ఎవరినైనా లక్ష్యంగా చేసుకోవడాన్ని కొనసాగిస్తామని, తమ దేశానికి వ్యతిరేకంగా చేయి ఎత్తిన వారు మా నుంచి తప్పించుకోలేరని, తరిమి, తరిమి అంతం చేస్తామని ఐడీఎఫ్ ప్రతినిధి ఎఫీ డెఫ్రిన్ ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఎప్పుడు, ఎక్కడ అనేది ఇప్పుడే కచ్చితంగా చెప్పలేక పోయినా.. మా టార్గెట్ మాత్రం మిస్ కాదని, అయితే మొజ్తాబా ఆచూకీపై తమ వద్ద సమాచారం లేదని ఎఫీ డెఫ్రిన్ తెలిపారు.

## ఆర్టీసీ వర్క్‌షాప్‌లు.. ప్రభుత్వానికి కనిపించవా?

హైదరాబాద్,: పై ఫోటోలోని బస్సు చూశా రా..? సాధారణ బస్సులాగే కనపడుతుంది కదా. వాస్తవానికి ఇది ఆర్టీసీ లోని డీజిల్ బస్సు (ఏపీ 11 జడ్ 7282). అయితే మూడేండ్ల క్రితం రాష్ట్ర ప్రభుత్వం అనుమతితో, డీజిల్ బస్సును పూర్తిగా ఎలక్ట్రికల్ బస్సుగా మార్చారు. మీరు ఇప్పుడు చూస్తున్న బస్సు ఇదే. ఒక ప్రైవేటు సంస్థ సహకారంతో ఎలక్ట్రికల్ బస్సుగా మార్చారు.ఇలా ఎలక్ట్రికల్ బస్సుగా మార్చిన తరువాత ఉప్పల్‌లో డిపోలో పనిచేసే సిబ్బంది, టెక్నీషియన్లే దీని నిర్వహణ చూసుకుంటున్నారు. ప్రస్తుతం ఉప్పల్ డిపోలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు పూర్తి ఉచిత ప్రయాణానికి దీనిని ఉపయోగిస్తున్నారు. ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలు తయారుచేసే ఈవీ బస్సులతో పోటీపడుతూ ఎలాం టి ఇబ్బందిలేకుండా ఈ బస్సు సేవలు అందిస్తుండటం గమనార్హమూడు వర్క్‌షాప్‌ల ఘనతరాష్ట్రవ్యాప్తంగా మియాపూర్, ఉప్పల్, కరీంనగర్‌లలో ఆర్టీసీకి వర్క్‌షాప్‌లు ఉన్నాయి. ఇక్కడ వందల సంఖ్యలో ఉండే శ్రామిక్‌లు, టెక్నీషియన్లు, ఇంజనీర్లు కలిసి ఆర్టీసీకి ఎంతో ఘనమైన బస్సులను అందించారు. ఒకప్పుడు మియాపూర్ వర్క్‌షాప్‌లో బస్సులు.. ఆశోక్ లేలాండ్ బస్సులతో పోటీపడేలా కొత్త బస్సులను తయారుచేసేవారు. 1990 దశకంలో ఢిల్లీ నుంచి ప్రజార వాణా విభాగం అధికారులు, ఇంజనీర్లు వ చ్చి.. మియాపూర్ వర్క్‌షాప్‌లో కొత్త బస్సు ల విధానంపై అధ్యయనం చేసి వెళ్ళి.. అక్కడ కొత్త బస్సులను తయారు చేయడం గమనార్హందేశవ్యాప్తంగా ఉండే ప్రజా రవాణా బస్సుల్లో.. తెలంగాణ (ఒకప్పుడు ఉమ్మడి ఏపీ) బస్సులు ప్రత్యేకంగా కనపడతాయి. బ స్సుల డిజైన్, టెక్నాలజీ, సీటింగ్, రంగులు.. ఏ రకంగా చూసినా ప్రత్యేకంగా, సౌకర్యవంతంగా ఉండేలా తయారుచేయడం మనకు తెలిసిందే. అలాగే ఉప్పల్, కరీంనగర్‌లో బస్సుల మరమ్మత్తులతోపాటు.. రెండోసారి బస్సుల నిర్మాణం కోసం ఎక్కువగా ఉపయోగించేవారు. ఎలాంటి మరమ్మత్తు అయినా, ఈ వర్క్‌షాప్‌లలో చేసేవారుఇదంతా ఒకప్పటి మాట.. గడిచిన కొద్ది కాలంగా ఆర్టీసీలోని వర్క్‌షాప్‌లకు పని ఉం డటం లేదు.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఒకప్పుడు 400 మంది టెక్నీషియన్లు ఉండే మియాపూర్ వర్క్‌షాప్‌లో ఇప్పుడు కే వలం 60-70 మంది వరకు మాత్రమే ఉం టున్నారు. మిగతా ఉప్పల్, కరీంనగర్ వర్క్‌షాప్‌ల పరిస్థితికూడా అంతంతే. ఎంతో మే ధాశక్తి, టెక్నాలజీ, శక్తిసామర్థ్యాలు ఉన్న ఈ వర్క్ షాప్‌లను ప్రభుత్వ సరిగా ఉపయోగించుకోవడం లేదనే ఇరోపణలకు ప్రస్తుత పరిస్థితి అద్దం పడుతోంది.ఉప్పల్ వర్క్‌షాప్‌లో బస్సుల తయారీ, మరమ్మత్తులకు సంబంధించి అనేక విలువైన యంత్రాలున్నాయి. కానీ వాటిని ఉపయోగించడం ఎప్పుడో మానేశారు. ఎలాంటి బస్సులనైనా తయారుచేయగల శక్తిసామర్థ్యాలు ఉన్న ఈ వర్క్‌షా ప్‌లను మూలకు పడేస్తున్నారు. ప్రభుత్వం ఉన్న వనరులను ఉపయోగించడం మానే సి.. ప్రైవేటు సంస్థల సహకారం తీసుకోవడం మొదలుపెట్టడంపై కార్మికవర్గాల్లో తీవ్ర అసంతృప్తి, ఆందోళన వ్యక్తమవుతున్నది.కొద్దిపాటి శిక్షణ చాలు.తాజాగా ప్రైవేటు సంస్థ సహకారంతో డీజిల్ బస్సును ఈవీ బస్సుగా మార్చారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా అది సుమారు మూడేండ్లుగా ఆ కొద్దిపాటి శిక్షణ చాలు. 15 నుంచి నెల రోజులపాటు టెక్నీషియన్లకు ప్రస్తుతం ఉన్న అత్యాధునిక టెక్నాలజీపై శిక్షణ ఇస్తే సరిపోతుందని వారు అంటున్నారఇప్పటికే 500 ఈవీ బస్సులను ప్రైవేటు కార్పొరేట్ సంస్థ నుంచి తీసుకొచ్చి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చారు. మరిన్ని ఈవీ బస్సుల కోసం ఆర్డర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో.. ప్రైవేటుకు అద్దె చెల్లించే భారం తగ్గుతుంది. పైగా.. ప్రైవేటు ఈవీ బస్సుల్లో పథకం కింద ఆర్టీసీకి రావాల్సిన రూ. 2,500 కోట్లను ఆర్టీసీకి ఇచ్చి.. కొద్దిపాటి శిక్షణ ఇస్తే.. రాష్ట్రం మొత్తం డీజిల్ బస్సులను విడతలుగా ఈవీ బస్సులుగా మార్చే శక్తిసామర్థ్యాలను పూర్తిగా ఉపయోగించుకున్నట్టవు తుందిఆర్టీసీలోని డ్రైవర్లు, కండక్టర్లు, సూపర్‌వైజర్లు, అధికారులకు తమ సొంత బస్సుల్లో పనిచేసే అవకాశం దక్కుతుంది. దీనితో ఉద్యోగ భద్రత కలుగుతుంది.

## ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించి, వలస కూలీలను నివారించాలి



ప్రజాస్వామ్యం/పాచిపెంట మార్చి18:జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం పాత పద్ధతుల్లో కొనసాగాలని, పాచిపెంట మండలం నేషనల్ హైవే వద్ద. సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్ట డం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కోరా డ ఈశ్వం రావు మాట్లాడుతూ ఇప్పటికే పేదలు పనులు లేక వలసలు పోతున్నారని చాలా గ్రామాలు ఖాళీ అయిపోయాయని సకాలంలో ఉపాధిపనులు నిర్వహించకపోవడం చేపలు రొయ్యలు చెరువులో పనులకు ఇటుక బట్టి పనులకు ,మినప చేలు తీయడానికి వెళ్ళిపోతున్నారని.ఉపాధి హామీ పనులు ఉండటం వలన రైతులకు పేద కూలీలకు ఎంతో మేలు చేకూర్చే విధంగా ఉందని ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం కొత్త పద్ధతుల్లో చట్టాన్ని మార్చారని ఈ చట్టం ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వంపై భారాల వేయడం 40 శాతం ఖర్చు పెట్టకపోతే కేంద్రం 60 శాతం నిధులు మంజూరు చేయదు. దీనివలన ఉపాధి హామీ పూర్తిగా ఎత్తివేసే కుట్రలు కేంద్రం చేస్తుందని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇటువంటి బాధ్యతలు మానుకొని ఉపాధి హామీ చట్టాన్ని మహాత్మా గాంధీ పేరుతోనే పాత పద్ధతిలో కొనసాగించాలని లేదంటే గ్రామాలకు, గ్రామాలే ఖాళీ అయి, పనుల కోసం పొట్ట చేత పట్టుకొని పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని మహిళలు కేసలి ,కోటికి పెంట. గ్రామాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వ్యవసాయ కూలీ మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నలుగురు మృతి

గుంటూరు, : రాష్ట్రంలోని పలు జిల్లాలో బుధవారం ఆకస్మికంగా అకాల వర్షాలు కురిశారు. వాతావరణంలో ఒక్కసారిగా మార్పు వచ్చింది. కొన్నిచోట్ల వర్షంతోపాటు పిడుగులు పడడంతో ముగ్గురు మృతి చెందారు. గోడ కూలి ఒక బాలుడు మరణించాడు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వేలాది ఎకరాల్లో పంటలకు నష్టం వాటిలింది. రాజధాని అమరావతిలోనూ, తాడేపల్లిలోనూ ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. రాజధాని పనుల్లో భాగంగా బిఎస్ఆర్ కంపెనీలో మేనేజరుగా పనిచేస్తున్న రాజమహేంద్రవరానికి చెందిన శ్రీనివాసరావు వర్షం వస్తుండడంతో తుళ్లూరు మేరిమాత స్కూలు మైదానంలో వేచి ఉండగా సమీపంలో పిడుగుపడడంతో షాక్‌కు గురయ్యారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. గుంటూరు జిల్లాలో పలుచోట్ల అరటి తోటలు నేల వాలాయి. మిర్చి, అపరాల పంటలకు నష్టం పాక్షికంగా తడిసింది. పల్నాడు జిల్లాలో కళ్లాల్లో ఆరబోసిన మిర్చి తడిసిపోయింది. నూజెండ్ల మండలం నాగిరెడ్డిపాలెంలోని పొలంలో మిరపకాయలు కోస్తుండగా పిడుగుపడడంతో ప్రకాశం జిల్లాకు చెందిన వలస కార్మికులు కంటూరి సుబ్బరత్నమ్మ (55) మరణించారు.

# బరాబర్ తొక్కుకుంట వస్తా

**మొదటి పేజి తరువాయి**

అసెంబ్లీకి రావాలి. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి. విధులకు హాజరుకాకుండా ప్రజాధనాన్ని జీత భత్యాల రూపం లో తీసుకునే వారిపై చర్చ జరగాలి. దీనిపై ఒక నిర్ణయం తీసుకోవాలి' అని సీఎం పేర్కొన్నారు. '2023లో చెప్పినట్లే నెత్తిమీద కాళ్లు పెట్టి తొక్కుకుంటూ ఇక్కడి వచ్చా.. 2029లోనూ బరాబర్ మళ్లీ తొక్కుకుంటూ వస్తాను.2034 వరకు మేమే అధికారంలో ఉంటాం. ఇదే నా సవాల్' అంటూ రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేశామని, మిగిలిన ఒక్కటి కూడా పూర్తి చేస్తామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని మాకు అప్పగిస్తే.. మేం అసలు, మిత్తి కలిపి నెలనెలా చెల్లిస్తున్నామని సీఎం వివరించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్ర సంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం మాట్లాడారువివిధ పార్టీల సభ్యులు లేవనెత్తిన అంశాలు, ప్రశ్నలకు సమాధానమిచ్చారు. రాజులు పోయినా, రాజ్యాలు పోయినా, రాచరికపోకడలు పోలేదని.. అధికారం పోయినా నియంత పోకడ ఇంకా ప్రదర్శిస్తున్నారని బీఆర్ఎస్‌పై సీఎం మండిపడ్డారు. గత చరిత్ర అనుభవాలు, భవిష్యత్ ప్రణాళికలను అంచనా వేసుకుని విజన్ పాలసీ డాక్యుమెంట్ రూపొందించామని, గవర్నర్ ద్వారా ఆవిష్కరించామని తెలిపారు.రైతును రాజు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వరికి బోనస్, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. హిల్ట్ పాలసీపై ఎలాంటి దర్యాప్తుకైనా సిద్ధమేనని సీఎం చెప్పారు.వారసత్వంగా రాలేదు..దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీ, నెహ్రూ, పటేల్ మొదలుకొని చాలా మంది పోరాటం చేశారని సీఎం అన్నారు. నెహ్రూకు వారసత్వంగా ప్రధాని పదవి రాలేదన్నారు. విద్య, సాగునీటి రంగాలకు మొదటినుంచి కాంగ్రెస్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. అనేక భారీ ప్రాజెక్టులు, విద్యా సంస్థలను, విశ్వవిద్యాలయాలు చేపట్టారు. నాడు దొరల ఆధీనంలో ఉన్న భూములను స్వాధీనం చేసుకున్న ఇందిరాగాంధీ పేదలకు పంచాలన్నారతెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ కలిసి ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని సాంకేతిక రంగంలో ముందుంచారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలోనే ఐటీకి పునాది పడిందని, ఉమ్మడి ర్ష?రష్ట్రంలో ఐటీని జనార్దన్‌రెడ్డి ప్రారంభిస్తే చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి కొనసాగించరన్నారుమూసీ సుందరీరణ కోసం ముందుకే.'ఇప్పుడు ఏఐ సునామీ రాబోతుంది.. లక్షలాది ఉద్యోగులు పోయే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రణాళికలు చేసుకోవాలి. పీవీ, మన్మోహన్ విధానాలతో బలమైన ఆర్థిక వ్యవస్థగా దేశం ఉంది. ఈ విపత్కర పరిణామాల్లో ఎలా నిలబడాలనేది గవర్నర్ ప్రసంగం ద్వారా డాక్యుమెంట్‌ను ప్రవేశపెట్టాం. పదేళ్లు ఉద్యమం చేశామని చెప్పుకునే వాళ్లు అడ్డగోలుగా మాట్లాడం సరైందేనా? భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకోకపోతే సమాజం క్షమిస్తుందా? క్యూర్, ప్యూర్, రేర్‌తో విజన్ డాక్యుమెంట్‌తో ప్రభుత్వం వచ్చింది.2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమి సృష్టించాలన్నదే మా విజన్. ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్షం సూచనలు చేస్తే బాగుండేది.'త్రిదాంట్లో రాజకీయం, స్వార్థం, అధికారంలో పోయిందనే దు:ఖంతోనే ఉంటున్నారు. ఎవరు అడ్డుపడినా, కలిసి రాకున్నా ముందుకు వెళాతాం. క్యూర్ పరిధిలో ఉన్న పరిశ్రమలను ప్యూర్‌లోకి తరలించేందుకు హిల్ట్ పాలసీ తీసుకొచ్చాం. డీజీల్ బస్సులు మార్చి ఎలక్ట్రిక్ వాహనాలు, ఈవీ ఆటోలే ఉండే విధంగా చూస్తాం. దీంతో రూ.791 కోట్ల ఆదాయం తగ్గింఅయినా పర్యావరణం, కాలుష్యం నియంత్రించడానికి ఈవీ వాహనాలు సున్నా పన్ను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. నిజాం అద్భుతమైన వారసత్వ సంపద అందించారు. ఇప్పుడు మానవ తప్పిదాల వల్ల జరిగిన పరిణామాలను.. ఆక్రమణలు తొలగించడం, పరిశ్రమలు తరలించడం, పార్కుల అభివృద్ధి జరుగుతుంది. దేవతలు యజ్ఞాలు చేసినప్పుడు మారీచుడు, శుభావుడు అనే రాక్షసులు అడ్డుకున్న విధంగానే ఇప్పుడు బావా బామ్మర్దులిద్దరు (కేటీఆర్, హరీశ్‌రావు) మేం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటున్నారుఆక్రమించిన చెరువులు బతుకమ్మకుంట , నల్లచెరువు, తుమ్మడి కుంటను అక్రమదారుల నుంచి రక్షించి పునర్ నిర్మించుకున్నాం' అని సీఎం వివరించారు. గతంలో మూసీ సుందరీకరణ కోసం అక్రమ కట్టడాలను తొలగిస్తామని కేసీఆర్, కేటీఆరే చెప్పారంటూ సీఎం రేవంత్‌రెడ్డి సభలో వీడియో చూపించారునాలాలపై నిర్మాణాలను నిర్దాక్షిణ్యంగా కూల్చాలని గతంలో కేసీఆరే చెప్పారన్నారు. సోనియమ్మ ఆశీర్వాదనంతో తెలంగాణ వచ్చిందని.. కేసీఆర్ కుటుంబం అంతా పోయి సోనియాగాంధీ కాళ్లు మొక్కారని సీఎం అన్నారు. పెద్ద మనిషి విశ్రాంతి తీసుకుంటూ పార్టీని మీ చేతిలో పెడితే పార్టీని చింపిన విస్తరిలా చేస్తున్నారని కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారువాళ్ల కడుపునిండా విషమే..ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. కడుపునిండా విషమే పెట్టుకున్నారని, మూసీలో కంటే అది ఎక్కువగా ఉందన్నారు. సబర్మతి, యమున లాంటి నదులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సుందరీకరణ చేసిందన్నారు. ఇప్పుడు మూసీ పునరుద్ధరణ చేస్తుంటే మీకెందుకు కష్టం వస్తుందని ప్రశ్నించారు. 'హైదరాబాద్‌ను మూడు కమిషనరేట్లుగా విభజన చేశాం. మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటంరూ. 25 వేల కోట్ల ఆస్తులున్న మెట్రోను రూ. 15 వేల కోట్లు చెల్లించి స్వాధీనం చేసుకుంటున్నాం. రెండో ఫేజ్‌లో 76 కిలోమీటర్ల విస్తరణ చేపట్టనున్నాం. ఓల్డ్ సిటీ ఒరిజన్ సిటీ అభివృద్ధి చేయడానికి ఎవరికి మనుసు రాలేదు. మేం చేపట్టనున్న మెట్రో విస్తరణ నచ్చలేదా? తెలంగాణ వచ్చాక మెట్రో మూడేళ్లు ఆగిపోయింది. దీంతో నిర్వహణ ఖర్చు పెరిగింది. రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో ఇప్పుడు 9వ స్థానానికి పడిపోయింది' అని సీఎం తెలిపారు. 'మనిషికి కోరికలు ఉండాలి. అతిగా ఉండొద్దు.

సాంకేతిక శిక్షణ కోర్సులుసీఎం కుర్చిలో కూర్చోవాలనే ఆలోచన కేటీఆర్‌కు ఉండొచ్చు. ఆ కోరిను తీర్చుకోవాలంటే సభ వాయిదా పడిన తర్వాత ఇక్కడి వచ్చి కూర్చో' అంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం వ్యాఖ్యానించారు. మూడు బుల్లెట్ రైళ్లను కూడా కేంద్రం మంజూరు చేసిందని, శంషాబాద్ నుంచి అమరావతి మచిలిపట్నం పోర్టు , ముంబాయి, చెన్నై, బెంగళూర్‌కు మూడు గంటల్లో చేరుకుంటామన్నారు. 'తెలంగాణ ప్రాంతం ప్రకృతి ప్రసాదించిన వరం.. ఒక్కో జిల్లా ఒక్కో పంటకు ప్రసిదివికారాబాద్, కొడంగల్ కందులు, నిజామాబాద్‌లో పసు పు, ఇతర వాణిజ్య పంటలు, వరంగల్ ఖ మ్మం మిర్చి, పత్తి, నల్లగొండలో వరి పండిస్తారు. అగ్రికల్చర్‌లో రిఫామ్స్, ఆర్గానిక్ పుడ్ ఉత్పతితో పాటు కోల్డ్ స్టోరేజీలు, మార్కెట్ యార్డులు నిర్మించాల్సిన అవసరం ఉంది. రైతును రాజును చేయాలన్న ఆలోచనతో ఉన్నాం. కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లో ఎకరం పొలంలో క్యాప్సికం పండిస్తే రూ. కోటి ఆదా యం వస్తుందని అన్నారు.. ఆ విద్యను అందరికి నేర్పాలని కదా..?' అని సీఎం చెప్పారు.నోటిఫికేషన్లు ఇచ్చినా భర్తీ చేయలేదు..పదేళ్లు అధికారంలో ఉండి ఉద్యోగాలు భర్తీ చేయలేదని సీఎం అన్నారు. మీరు నోటిఫికేషన్లు ఇచ్చి వదిలేస్తే.. మేం వచ్చాక ఉద్యోగాల భర్తీ చేపట్టామని సీఎం అన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ ఉద్యోగాలతో టీచర్ పోస్టులు, పోలీసు, వైద్యారోగ్యంతో దాదాపు 80 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. వీటిలో 13 వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకంటున్నట్లు చెప్పారు. గ్రూప్ 1లో 562 పోస్టులు గ్రూప్ 2లో 782, గ్రూప్ లో 1,370 నియామకాలు జరిగాయని తెలిపారుగురుకులాలు పరిధిలో 8,400 మం దికి నియామకాలు, పోలీసులు పోస్టుల్లో 16,067 మంది నియామకాలు, మెడికల్ హెల్త్ బోర్డ్ ద్వారా 8,822 ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.

# డివిజన్ లో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

## -కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రజాస్వామ్యం మార్చి 18: శేరిలింగంపల్లి డివిజన్ సందయ్య నగర్ లో నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు ను ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానికవాసులతో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డివిజన్ లోని ప్రతి కాలనీలలో, బస్తీల్లో గుంతలమయం లేకుండా సౌకర్యవంతమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి స్థానికవాసులకు వెసులుబాటుగా ఉండేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లను వేయిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.సీసీ రోడ్లు, త్రాగునీరు, వీధి లైట్లు, డ్రైనేజీ వ్యవస్థ, విధ్యుత్, పారిశుధ్యం వంటి సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో అధిగమించామని ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినట్లైతే తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతానని హామీ ఇచ్చారు.కార్పొరేటర్ సొంత ఖర్చులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గుడి, బడి నిర్మించి స్థానిక నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ.. అందులో భాగంగా సైయింట్ ఫౌండేషన్ ద్వారా సెమీ స్కిల్ సెంటర్ లో రెండు వేల పై చిలుకు మహిళలకు వివిధ కోర్స్ లలో శిక్షణ కల్పించి వారికీ ఉపాధి కల్పించానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శ్రీకళ,



సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, ఎస్ ఎల్ వి డి సి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, ఆరంభ టౌన్షిప్ మాజీ అధ్యక్షులు బసవయ్య, కోదండరావు, సురభి కాలనీ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్, సబినా కుమారి, నీలకంఠ రెడ్డి, సౌజన్య, కల్యాణి, జయ, రాములమ్మ, కుటుంబరావు, నరసింహ రెడ్డి, నెంరామ్ చౌదరి, బలరాం వర్మ, సాంబశివరావు, శిరీష, డాక్టర్ మధు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అఫ్రీన్, లక్ష్మి జయలక్ష్మి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తాటితూరు హైస్కూల్‌కు 'శుద్ధ' జలం

## వాటర్ ప్యూరిఫైయర్‌ను వితరణ చేసిన రాధాకృష్ణ దంపతులు



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు తాటితూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎస్ఆర్‌కే బ్రిక్స్ ఇండస్ట్రీస్ యజమాని సిరుగుడి రాధాకృష్ణ- విశాలాక్షి దంపతులు అండగా నిలిచారు. బుధవారం స్థానిక తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సుమారు రూ. 10 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్ మిషన్‌ను వారు వితరణగా అందజేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ దంపతులు మిషన్‌ను ప్రధానోపాధ్యాయులు డొకర శ్రీనివాసరావు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ బుడుమూరు సోమేశ్వరరావు (బాబు)కు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసీ చైర్మన్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యంపై మమకారంతో, స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ముందుకు వచ్చిన రాధాకృష్ణ దంపతులకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్కూల్ కమిటీ సభ్యుడు ఇజ్జాడ అప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మహిళ కల్పన చావ్లా



భీమునిపట్నం ప్రజాస్వామ్యం మిషన్ గ్రీన్ భీమిలి మరియు ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) ఆధ్వర్యంలో భారతీయ తొలి మహిళా వ్యోమగామి కల్పన చావ్లా జయంతి కార్యక్రమాన్ని మహాలక్ష్మీపురం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ గ్రీన్ భీమిలి ట్రస్టు ప్రతినిధి గుల్లల వెంకటేష్ మాట్లాడుతూ కల్పన చావ్లా భారతదేశపు మొదటి మహిళా వ్యోమగామిగా, అంతరిక్షంలో ముప్పై ఒక్క రోజులు పరిశోధనలు చేశారని అన్నారు. ఏరోనాటికల్ ఇంజనీరింగ్ లో పి హెచ్ డి చేసిన ఆమె, 1997 వ సంవత్సరంలో భూమి చుట్టూ 252 సార్లు పరిభ్రమణ చేసి సుమారు 104 లక్షల మైళు ప్రయాణం చేశారని చెప్పారు. దురదృష్టవశాత్తూ 2003 వ సంవత్సరంలో అంతరిక్షంలో మరిన్ని పరిశోధనలు పూర్తి చేసుకుని తిరిగి వస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో ఆమె మరణించారని, అయితే చిన్న వయసులోనే అంతరిక్ష పరిశోధనలు చేసిన ఆమె ఎందరికో స్ఫూర్తి అని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జనకవి అయినాడ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ మూలాలలోనే శాస్త్ర సాంకేతికత ఉందని, మన వేదాలలో పొందు పరచిన గొప్ప విషయాలను మిగిలిన దేశాల వాళ్ళు వాడుకుని, అదంతా తమ గొప్పతనమే అనడం ఆశ్చర్యకరమని అన్నారు. మన దేశంలో అమ్మాయిలంతా కల్పన చావ్లా లాంటి వీరవనితలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ సన్నీ, ముసునూరి సూర్య శ్రీనివాస్, ముమ్మిడిశెట్టి ఆదిత్య, యరబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

## -పట్టించుకోని మున్సిపల్ అధికారులు
## -తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ఉండలేమంటూ స్థానికుల ఆవేదన

కూకట్ పల్లి ప్రజాస్వామ్యం మార్చి 18 :సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ షంషీగూడ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ మజీద్ గల్లి లైన్ బ్లాక్ నెంబర్ 143 నివాస గృహాల మధ్య తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ముక్కుమూసుకొని ఉండాల్సిన దుస్థితి నెలకొందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత మూడు నెలలకు పైగా ఎల్లమ్మ బండ పరిసరాల్లో డ్రైనేజీ లీకేజీలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే వార్డు, మున్సిపల్ కార్యాలయంలో ఒకటికి, రెండుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్యం, సిబ్బంది నిర్వాకం శాపంగా మారిందని ఆ డివిజన్ ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రోడ్లపై చెత్తంతా నెలల తరబడి పేరుకపోవడంతో గాలి వీచిన సమయంలో తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోందని, అప్పుడు ఇళ్లలో శ్వాస తీసుకోలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు.మురికి నీరు కాలనీలో రోడ్లపైనే పొంగి పొర్లుతూ ఉండటం వలన దోమలు, పందులు,స్వైర విహారం చేయడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఈ దుర్గంధం కారణంగా చిన్నారులు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని తీవ్రమైన ఆవేదన వ్యకం చేస్తున్నారు. చుట్టు పక్కల వారు సైతం రాత్రి వేళల్లో వచ్చి ఇక్కడి చెత్తను పడేసి వెళ్తున్నారని వాపోతున్నారు.ఈదురు గాలులకు చెత్తంతా ఇళ్లలోకి వస్తుండటం మరింత ఇబ్బందులకు గురి చేస్తుందని



పేర్కొంటున్నారు. మున్సిపల్ సంబంధిత పారిశుధ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా ప్రయోజనం ఉండటం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,ఈ ప్రధాన సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక్కడ సరైన డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థ లేకపోవడం, తరచుగా డ్రైనేజీ లీకేజీలు, పూడిక తీయకపోవడం ప్రధాన సమస్యగా ఉంది. స్థానిక ప్రజలు జిహెచ్ఎంసి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని, వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మున్సిపల్ అధికారలు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: గంటా



మధురవాడ ప్రజాస్వామ్యం ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా ఇంకా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. మధురవాడ ఆర్టీసీ డిపోలో బుధవారం దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు కార్డులు పంపిణీ చేసి, వారితో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ.. పెన్షన్, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం -2 తదితర అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. విశాఖను ఐటీ - టూరిజం హబ్ గా అభివృద్ధి చేయడం ద్వారా వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. వచ్చే నెలలో గూగుల్ డేటా సెంటర్ కు శంకుస్థాపన చేయనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ దుర్గ, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ, చెట్టుపల్లి సన్యాసిరావు, నాగోతి శివాజీ, నమ్మి శ్రీను, బోయి రమాదేవి, గరే గుర్నాథ్, మన్యాల సోంబాబు, వాండ్రసి అప్పలరాజు, లొడగల అప్పారావు, అచ్యుతరావు, చెట్టుపల్లి గోపి, దొరబాబు, నాగోతి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జీవీఎంసీ కార్పొరేటర్ల పదవీకాలం:

## ఘనంగా సన్మానించిన చిన్న శ్రీను కుమార్తె 'సిరమ్మ'



భీమునిపట్నం ప్రజాస్వామ్యం మద్దిలపాలెంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కార్పొరేటర్ల ఆత్మీయ సత్కార కార్యక్రమం ఘనంగా జరిగింది జీవీఎంసీ కార్పొరేటర్ల ఐదేళ్ల పదవీకాలం విజయవంతంగా ముగిసిన సందర్భంగా, జిల్లా అధ్యక్షులు కేకే రాజు ఆధ్వర్యంలో ఈ వీడ్కోలు సభను నిర్వహించారుఈ కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, 'చిన్న శ్రీను సోల్జర్స్' అధ్యక్షురాలు సిరమ్మ హాజరై కార్పొరేటర్లను సత్కరించారుఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ"గడిచిన ఐదేళ్ల కాలంలో కార్పొరేటర్లు ప్రజలకు అత్యంత చేరువగా ఉండి, అద్భుతమైన సేవలు అందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, వార్డు స్థాయి నుండి నగరాభివృద్ధి వరకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేశారు. పదవీకాలం ముగిసినప్పటికీ, ప్రజలతో మీకున్న అనుబంధం నిరంతరం కొనసాగాలి. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మీ అనుభవం ఎంతో అవసరం," అని ఆమె పేర్కొన్నారుఅనంతరం, సిరమ్మ 1వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి అక్రమాని పద్మ రాము నాయుడు, 4వ వార్డు కార్పొరేటర్ శ్రీ డి. కొండలరావులను పూల బొకేలు అందించి, దుశ్శాలువతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటరీ ఇన్చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్చార్జిలు,మాజీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేటర్లు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, 'చిన్న శ్రీను సోల్జర్స్' సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించిన సిరమ్మ



భీమునిపట్నం ప్రజాస్వామ్యం (భీమిలి) లోని 6 వ వార్డు పరిధిలోని పి.ఎం.పాలెంలో ఆర్చ్ కాలనీలో కొలువైవున్న శ్రీ శ్రీ శ్రీ నూకాంబికఅమ్మవారి పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. పోతిన ప్రసాద్ ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు భీమిలి నియోజవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మలి మంగళవారం నూకాంబిక అమ్మవారి పండుగలో పాల్గొన్నారు. ఈ పండుగలో పాల్గొన్న సిరమ్మకు 6వార్డు ఇంచార్జి పోతిన ప్రసాద్ , నూకాంబికఅమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు స్థానిక ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శ్రీ నూకాంబిక అమ్మ వారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పండితుల ఆశీర్వాదం పొందారు తదనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదమును తాను స్వయంగా భక్తులకు వితరణ చేశారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్య కర్తలు, భక్తులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం



## ఎస్సీ కమిషన్ మెంబర్ రావాడ సీతారాం

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం భీమిలి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా దళితులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక భూ సమస్యలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గంలోని నేరేడువలస, నేరేడుమెట్టు, నడిమెట్టు తదితర ప్రాంతాల్లో పర్యటించిన రావాడ సీతారాం అక్కడ దళితులకు సంబంధించిన భూ సమస్యలను స్వయంగా పరిశీలించారు. దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని భూ వివాదాలపై స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. దళితుల భూములకు రక్షణ కల్పించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న పట్టాలు, ఆక్రమణల సమస్యలపై అక్కడికక్కడే రెవెన్యూ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారంలో జాప్యం వహించకూడదని, చట్టబద్ధంగా దళితులకు దక్కాల్సిన హక్కులను కాపాడాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో భాగంగా వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, బాధితులు రావాడ సీతారాం ను కలిసి వినతి పత్రాలు సమర్పించారు.

# శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ



తగరపువలస, ప్రజాస్వామ్యం దివిస్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ చేసారు. దివిస్ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళల సాధికారత పెంపొందించడంలో భాగంగా వివిధ రకాల ఉపాధి అవకాశాలను పొందే విధంగా పలు రంగాల్లో ఉచితంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో బ్యూటిషన్ కోర్స్ నందు 58 మంది 90 రోజులపాటు శిక్షణ పూర్తి చేసుకోవడం జరిగింది. అదేవిధంగా టైలరింగ్ నందు 46 మంది 60 రోజుల వ్యవధిలో శిక్షణను పూర్తి చేశారు మరియు మగ్గం అల్లికల తయారీ నందు 16 మంది మహిళలు 90 రోజులు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ విధంగా పైన తెలిపిన మూడు శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 120 మంది మహిళలకు సర్టిఫికెట్లు మరియు టూల్ కిట్లు ప్రధానం చేయడం జరిగింది. దివిస్ జనరల్ మేనేజర్ వైయస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన జీవనోపాదులు పెంపొందించే విధంగా ఈ శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ పి. జగదీష్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాల వల్ల ఉపాధి పొందిన వారు తమ కాళ్ళ మీద తాము నిలబడగలగటం గొప్ప విషయం అన్నారు. ముందున్న రోజుల్లో కూడా దివిస్ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు పలు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించే విషయంలో ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పలువురు మహిళలు మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమాలు మాకు ఎంతో ఉపయోగపడుతున్నాయని భవిష్యత్తులో మా కాళ్ళ మీద మేము నిలబడగల ఆత్మస్థైర్యం పొందామని మరెన్నో కార్యక్రమాల ద్వారా దివిస్ సంస్థ మహిళలకు చేయూతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ మేనేజర్ డి సురేష్ కుమార్ , ఏ. శ్రీనివాస్ , కె.నరసింహ, బిందు శిరీష తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ కానిస్టేబుళ్లు.



భీమునిపట్నం ప్రజాస్వామ్యం ?

గంజాయి అక్రమ రవాణాలో రక్షక భటులే నిందితులుగా దొరికిపోవడం కలకలం రేపింది.విశాఖ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం అర్ధరాత్రి భీమిలి సమీపంలోని దాకమర్రి వద్ద తనిఖీలు నిర్వహించి, కారులో 10 కేజీల గంజాయిని తరలిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు.పట్టుబడ్డ వారిలో విజయనగరం జిల్లాకు చెందిన ముగ్గురు పోలీసులు ఉండటం గమనార్హంశివప్రసాద్ (ఎస్. కోట పీఎస్వి. రాంబాబు (వేపాడ పీఎస్?ఇ. సతీష్ (కొత్తవలస పీఎస్వీరితో పాటు పి. శివకృష్ణ, జి. గోపి అనే వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.భీమిలి సీఐ తిరుమలరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల ప్రమేయం ఉండటంతో ఈ

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యత

## "దివ్యాంగ శక్తి" పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఇ, సెర్ఫ్, ఎన్.ఆర్.ఐ సాధికారత శాఖ మంత్రి - కొండపల్లి శ్రీనివాస్

ప్రజాస్వామ్యం / గజపతినగరం (విజయనగరం) :

రాష్ట్రంలోని దివ్యాంగుల సంక్షేమం మరియు వారి సామాజిక, ఆర్థిక ఎదుగుదల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రవేశపెట్టిందని రాష్ట్ర ఎం ఎస్ ఎం ఇ, సెర్ఫ్, ఎన్ ఆర్ ఐ సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక ఆర్. టి. సి. డిపో ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో "దివ్యాంగ శక్తి" పథకాన్ని రాష్ట్ర ఎం. ఎస్. ఎం. ఇ., సెర్ఫ్, ఎన్.ఆర్.ఐ. సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించి, బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో



మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రారంభించి, దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించడం వారి పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నాందివ్యాంగుల కోసం గతంలో ఉన్న రాయితీలను పెంచుతూ, ఇప్పుడు ఐదు రకాల బస్సుల్లో (పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ మరియు సిటీ బస్సుల్లో) 100% ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు మంత్రి వివరించారు. ఇది మొత్తం బస్సు సర్వీసుల్లో సుమారు 77% వరకు ఉంటుందన్నారు. అంతేకాకుండ ఏసీ మరియు ప్రీమియం బస్సుల్లో ప్రయాణించే దివ్యాంగులకు 50% రాయితీ కొనసాగుతుందని తెలిపారు. దివ్యాంగుల సహాయార్థం వచ్చే వారికి కూడా నిబంధనల మేరకు అన్ని రకాల బస్సుల్లో 50% రాయితీ కల్పిస్తున్నట్లు ప్రకటించారు. దివ్యాంగుల ఆర్థిక భరోసా కోసం పెన్షన్ మొత్తాన్ని కూడా ప్రభుత్వం గణనీయంగా పెంచిందని మూడువేల రూపాయలు గల పెన్షన్ ఆరు వేల రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. క్రీడల్లో రాణించే దివ్యాంగుల కోసం ప్రత్యేక పాలసీని తీసుకొచ్చి, వారిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. జిల్లాలో సుమారు 30,000 మంది దివ్యాంగులు ఉండగా, ప్రస్తుతం 1,200 మంది మాత్రమే బస్సు పాస్‌లు కలిగి ఉన్నారని, మిగిలిన వారందరూ సదరం సర్టిఫికేట్ మరియు ఆధార్ కార్డు ద్వారా ఆర్టీసీ కాంప్లెక్స్‌లలో పాస్‌లు పొందాలని సూచించారు.

?మహిళల కోసం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' పథకం ఎంత



విజయవంతమైందో, అదే స్ఫూర్తితో 'దివ్యాంగ శక్తి' కూడా దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. బస్సులలో దివ్యాంగులకు కేటాయించిన సీట్లు వారికి అందుబాటులో ఉండేలా సిబ్బంది, ప్రజలు సహకారాన్ని అందించాలని కోరారు. జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ మాట్లాడుతూ దివ్యాంగులకు పరిస్థితుల రీత్యా వారి లక్ష్యాలను చేరుకొనుటకు అదనపు సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే వారి సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని, వారి అభివృద్ధికి ప్రోత్సాహాన్ని అందిస్తుందని, ప్రతి ఒక్కరూ వాటిని వినియోగించుకోవాలని కోరారు. ప్రస్తుతం 50% అంగవైకల్యం కలవారికి మాత్రమే బస్సు పాసు సౌకర్యం వర్తిస్తుందని, దానిని 40 శాతానికి తగ్గించడం ద్వారా ఎక్కువ మందికి ఈ పథకాన్ని వినియోగించుకునే అవకాశం వచ్చింది అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు అదితి విజయలక్ష్మి గజపతి రాజు, జిల్లా ప్రజా రవాణా అధికారిణిజి. వరలక్ష్మి, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ పి. యశస్వి, జిల్లా పరిషత్ సీఈవో బి. వి. సత్యనారాయణ, దివ్యాంగుల సంక్షేమ అధికారి వెంకటేశ్వరరావు , మెప్మా పిడి చిట్టి రాజు, డిపో మేనేజర్ శ్రీనివాస్, డిప్యూటీ సిటి ఎం సత్యనారాయణ, ఇతర అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన నిబంధనల ప్రకారమే క్వారీ నిర్వహణ జరగాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**



సీతానగరం, మార్చి 17: మండలంలోని నిడగల్లు గ్రామ పరిధిలో రెండు ప్రతిపాదిత క్వారీల నిర్వహణపై మంగళవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి సలహాలు, సూచనలు మరియు అభ్యంతరాలను ఆయన స్వయంగా స్వీకరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. క్వారీ నిర్వహణలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని, కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మరియు నిర్వాహకులను ఆదేశించారు. క్వారీ వల్ల చుట్టుపక్కల పొలాలకు, గాలికి ఎటువంటి నష్టం కలగకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు. గ్రామస్థులు లేవనెత్తిన అంశాలను రికార్డు చేశామని, వాటిని నివేదిక రూపంలో ప్రభుత్వానికి మరియు పర్యావరణ కమిటీకి పంపిస్తామని జె.సి తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈనెల 24న జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**మహిళలకు అవకాశం**

**గెలిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతాం**

**జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి డా॥కె. శ్రీధర్ రావు**

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 18: ఈనెల 24న జిల్లా క్రీడా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్టు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి డా॥కె. శ్రీధర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ డా॥ఎన్. ప్రభాకర రెడ్డి ఆదేశాల మేరకు, శాప్ లీగ్ అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో జరిగే పోటీలకు జిల్లాలోని క్రీడాకారులను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వర డిగ్రీ కళాశాల మైదానంలో 24వ తేదీ ఉదయం 9 గంటలకు ఈ పోటీలను ప్రారంభిస్తామన్నారుక్రీడా పోటీల వివరాలు మరియు వేదికఅథ్లెటిక్స్ (మాస్టర్స్పరుగు పందెం పోటీ 100,200,800, 1500, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్, హై జంప్, జావెలిన్ మరియు 4x100 రివేదిక మార్చి 24, శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల, హైవే రోడ్డు, పార్వతీపురం మన్యం జిల్లావయసు 35 నుండి 45 సంవత్సరాల పైబడిన పురుషులు మరియు మహిళలు అర్హులని వివరించారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొనాలనుకునే మహిళలు మరియు పురుషులు పార్వతీపురం, మన్యం జిల్లా నివాసులై ఉండాలని పేర్కొన్నారు. క్రీడాకారుల వయస్సు కేటగిరి మేరకు సంబంధిత ఈవెంట్స్ పాల్గొనుటకు అవకాశం ఉందన్నారు. మహిళలు మరియు పురుషులకు వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ పోటీల్లో గెలిచిన క్రీడాకారులను ఈనెల 30, 31 తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి శాప్ లీగ్ అథ్లెటిక్స్ (మాస్టర్స్) క్రీడా పోటీలకు జిల్లా తరఫున పంపిస్తామని పేర్కొన్నారు. పై క్రీడా పోటీలలో పాల్గొనదలచిన మహిళలు మరియు పురుషులు శాప్ వెబ్ సైట్ లో తమ పేర్లు నమోదు చేసుకుని, షెడ్యూలు ప్రకారం జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాలని ఆయన అన్నారు. పూర్తి వివరములకు మొబైల్ నెం 7396423490 ను సంప్రదించాలని ఆయన ఆ ప్రకారంలో తెలిపారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**సంక్షేమ పాలనకు నిదర్శనం**

**సాలూరులో దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి**



ప్రజాస్వామ్యం/సాలూరుమార్చి 18: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. బుధవారం సాలూరు బస్సు డిపోలో దివ్యాంగ శక్తి పథకాన్ని మంత్రి జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్నివిధాలా కృషి చేస్తోందన్నారు. దివ్యాంగులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ పథకం ద్వారా దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. ముఖ్యంగా దివ్యాంగులకు సులభమైన, సురక్షితమైన, గౌరవప్రదమైన ప్రయాణ సౌకర్యం అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. దివ్యాంగులు ఎదుర్కొనే రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని రూపుదిద్దామని పేర్కొన్నారు. దివ్యాంగులకు మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రతి రైతు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ ధ్యేయం

**రైతులకు పంచ సూత్రాలను వివరించి సమస్యలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 18 : వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ, ప్రతి రైతు ఆర్థికంగా ఎదిగేలా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని కలెక్టర్ తెలిపారు. రైతు సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. బుధవారం జియ్యమ్మవలస మండలం తల్లాడమ్మ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నా మీకోసం వారోత్సవాల కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వ్యవసాయంలో స్థిరమైన అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం రూపొందించిన 'పంచ సూత్రాల' ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. సాగునీటిని పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు. బహిరంగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా లాభదాయకమైన పంటలను ఎంచుకోవడం, వ్యవసాయంలో నూతన యంత్రాలు, డ్రోన్ టెక్నాలజీ వంటి సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. పండించిన పంటను ప్రాసెసింగ్ చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని, రైతులు స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సహించడం కూడా ఇందులో భాగమేనని అన్నారు. ప్రభుత్వం ప్రతి రైతుకు అండగా ఉంటుందని, రైతులకు సాంకేతికను చేరువ చేస్తూ ఇప్పటికే డ్రోన్ పరికరాలను సైతం సబ్సిడీపై అందించడం జరిగిందన్నారు. జిల్లాలో భూగర్భ జలాలను పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలోని రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అందించామని, అర్హత కలిగి పొందని రైతుల సాంకేతిక సమస్యలను సత్వరమే పరిష్కరించేలా



చర్యలు చేపట్టామని తెలిపారు. రైతులు స్మార్ట్ ఫోన్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని, తద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గమ్మలక్ష్మీపురం సబ్ డివిజన్ పరిధిలోని రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విత్తనం నుండి విక్రయం వరకు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి సూచనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు

## దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన విప్

**పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచితం**

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 18 : జియ్యమ్మవలస మండలం రావాడ రామభద్రపురంలో దివ్యాంగ శక్తి పథకాన్ని కురుపాం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మరియు జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం బస్సులో కూర్చొని దివ్యాంగులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అనేక అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. జిల్లాలో నేటి నుండి దివ్యాంగ శక్తి పథకం ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. 40 శాతం కన్నా ఎక్కువ వికలాంగత కలిగిన వ్యక్తులు, బస్సులో ప్రయాణించేటప్పుడు ప్రభుత్వం జారీ చేసిన పీహెచ్ సి, వికలాంగుల ధృవీకరణ పత్రం (సదరన్) తప్పనిసరిగా ఉండాలన్నారు. వికలాంగుడితో పాటు వచ్చే ఒక సహాయకుడికి 50 శాతం వరకు టికెట్ లో రాయితీ ఉంటుందన్నారు. దివ్యాంగులు బస్సు ఎక్కినప్పుడు పీహెచ్ సి పాస్, వికలాంగుల కార్డ్ చూపించి జీరో ధర టికెట్





పొందవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఈ పథకాన్ని ప్రారంభించుకున్నట్లు చెప్పారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు పీహెచ్ సి పాస్ ఉన్న దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఏర్పాటు ఉందని అన్నారు. అలాగే స్త్రీ శక్తి పథకం కింద నడిచే ఆర్టిసి బస్సులలో కూడా దివ్యాంగులకు ఉచిత ప్రయాణం అందుబాటులో ఉంటుందని వివరించారు. నాన్ స్టాప్ , ఇంటర్ స్టేట్ మరియు అల్ట్రా డీలక్స్ బస్సుల్లో టిక్కెట్ పై 50 శాతం వరకూ రాయితీ ఇవ్వడం జరుగుతుందను అన్నారు. జిల్లాలో 164 బస్సులు ఉచిత ప్రయాణానికి సిద్ధంగా ఉండగా, అందులో 138 పల్లెవెలుగు, 18 అల్ట్రా పల్లెవెలుగు, 29 ఎక్స్ ప్రెస్ బస్సులు దివ్యాంగుల ఉచిత ప్రయాణానికి కేటాయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రజా రవాణాధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, ఆర్.ఆర్.బి పురం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లాలో గ్యాస్ కొరత లేదు

**గృహ గ్యాస్ వినియోగదారులు ఆందోళన చెందవద్దు**

**జిల్లా పౌరసరఫరాల అధికారి - జి.మురళీనాథ్**

ప్రజాస్వామ్యం / విజయనగరం : విజయనగరం జిల్లాలో కొన్ని మండలాలలో గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రంగా ఉందని, బుకింగ్ చేసిన 45 రోజులైనా సిలిండర్లు అందడం లేదని వచ్చిన వార్తలను జిల్లా పౌరసరఫరాల అధికారి జి.మురళీనాథ్ ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ క్షేత్రస్థాయి విచారణ గజపతినగరంలోని గ్యాస్ ఏజెన్సీలపై తహసీల్దార్ ద్వారా విచారణ జరిపించగా, సరఫరాలో ఎటువంటి జాప్యం లేదని తేలిందని తెలిపారు. గజపతినగరంలో నిరంతర వంట గ్యాస్ సరఫరా జరుగుతుందని, మండలంలోని రెండు గ్యాస్ ఏజెన్సీలు కలిపి రోజుకు సుమారు 900 సిలిండర్లను డోర్ డెలివరీ చేస్తున్నాయని తెలిపారు. గృహ గ్యాస్ వినియోగదారులకు ఓటిపి వచ్చిన వెంటనే గ్యాస్ పంపిణీ జరుగుతోందన్నారు. నిఘా మరియు చర్యలులో భాగంగా గ్యాస్ అక్రమ మళ్లింపు జరగకుండా రెవెన్యూ, సివిల్ సప్లైస్ మరియు విజిలెన్స్ అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తున్నారని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే 6(ఏ) కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. బుకింగ్ నిబంధనలు ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులు, పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల గడువు ముగిసిన తర్వాత మాత్రమే తదుపరి బుకింగ్ చేసుకోవాలని గ్యాస్ ఏజెన్సీలు స్పష్టం చేశాయని ఆయన తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న గ్యాస్ కొరత వార్తలు పూర్తిగా అవాస్తమని, గృహ అవసరాలకు మరియు విద్యా సంస్థలకు గ్యాస్ సరఫరా సాధారణంగానే కొనసాగుతోందని, ప్రజలు ఎటువంటి వదంతులను నమ్మవద్దని జిల్లా పౌరసరఫరాల అధికారి జి.మురళీనాథ్ ప్రకటన ద్వారా కోరారు.

## అవసరానికి మించి నిల్వ చేస్తేనే గ్యాస్ కి ఇబ్బందులు

**వినియోగదారులు నిబంధనల ప్రకారం మాత్రమే గ్యాస్ బుకింగ్ చేసుకోవాలి.**

**శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీస్ యజమాని - రవి**

ప్రజాస్వామ్యం / గజపతినగరం: వినియోగదారులు అనవసరమైన భయాందోళనలకు గురై అవసరానికి మించి గ్యాస్ నిల్వ చేసుకోవడం, అనవసరంగా కొనుగోలు చేయడం చేయకూడదని శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీస్ యజమాని రవి వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే నిజంగా గ్యాస్ అవసరమైన వినియోగదారులు ఇబ్బంది పడతారని రవి అన్నారు. ఏజెన్సీ పరిధిలో ఉన్న ఏ ఒక్క గ్యాస్ వినియోగదారుడు ఇబ్బంది పడకూడదనే ఏజెన్సీ సిబ్బంది అహర్నిశలు గ్యాస్ సరఫరా లో నిమగ్నమై పని చేస్తున్నారని రవి అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వినియోగదారులకు గ్యాస్



సరఫరా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. బుకింగ్ నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో 45 రోజులు, పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు గడువు ముగిసిన తర్వాత మాత్రమే తదుపరి బుకింగ్ చేసుకోవాలని శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీస్ యజమాని రవి వినియోగదారులకు సూచించారు.

## ప్రజాపక్షాన పోరాటమే లక్ష్యం.. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం: చిన్న శ్రీను




(ప్రజాస్వామ్యం)విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త లిశ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆధ్వర్యంలో బుధవారం ధర్మపురిలోని క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్సీపీ పత్రికా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..ఉత్తరాంధ్ర ప్రజలకు, అధికారులకు, పార్టీ శ్రేణులకు ముందుగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలువిజయనగరం, నెల్లిమర్ల, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు మున్సిపల్ కార్పొరేషన్లు, నగర పంచాయతీలకు చెందిన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు పార్టీ తరఫున అభినందనలు.గత ఐదేళ్లుగా పెద్దలు బొత్స సత్యనారాయణ గారి ఆశీస్సులతో, అప్పటి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యేల సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో రాజీ పడకుండా పనిచేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నాంఅధికారంలో ఉన్నప్పుడు, గత రెండేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించిన మీ పనితీరు అమోఘం.భవిష్యత్తులోనూ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు పునరంకితం కావాలికూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. 'అన్నదాత సుఖీభవ' కింద ఏటా రూ. 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి, కేవలం మూడు విడతల్లో రూ. 14 వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారుగత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం తన ఎన్నికల హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను వంచించింది.ప్రభుత్వ వైఫల్యాలపై వైఎస్ఆర్సీపీ శ్రేణులు ఇప్పటికే నిరంతర పోరాటం చేస్తున్నాయి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలైనా, సార్వత్రిక ఎన్నికలైనా వైఎస్ఆర్సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సిద్ధం కావాలిఈ కార్యక్రమంలో.వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిలు కెవి సూర్యనారాయణ రాజు గారు, నెక్కల నాయుడు బాబు గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పలి అనంత గారు, రవికుమార్ గారు, అధికార ప్రతినిధి కనకల రఘు గారు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ గారు, రేగాన శ్రీను గారు పాల్గొన్నారు.

**శ్రీ పరాభవ నామ సంవత్సర**

## ఉగాది శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ - ఎస్. రాంసుందర్ రెడ్డి**



ప్రజాస్వామ్యం / విజయనగరం: శ్రీ పరాభవ నామ సంవత్సరాదిని పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికి జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆనందంతో జీవించాలని, జిల్లా ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.పరాభవ నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని నేడు అనగా గురువారం ఉదయం ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. స్థానిక శ్రీ మన్నార్ రాజగోపాల స్వామి ఆలయం లో జిల్లా స్థాయి ఉగాది వేడుకల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అయన తెలిపారు. కావుశ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో ప్రజలందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## జిల్లా ప్రజలందరికీ 'శ్రీ పరాభవ' నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**



ప్రజాస్వామ్యం /పార్వతీపురం, మార్చి 18 : జిల్లా ప్రజలందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నూతన సంవత్సరం జిల్లాలోని ప్రతి ఇంటిలో సుఖసంతోషాలను, సిరిసంపదలను నింపాలని ఆకాంక్షించారు. ఉగాది అంటే కొత్త యుగానికి ఆది అని, ప్రకృతి కొత్త పుంతలు తొక్కే ఈ పర్వదినం మనందరి జీవితాల్లో కొత్త వెలుగులను నింపాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను, జయాపజయాలను సమానంగా స్వీకరించాలని ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మనకు బోధిస్తాయని వారు పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో జిల్లా యంత్రాంగం ప్రజలకు మరింత చేరువవుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని కలెక్టర్ పునరుద్ఘాటించారు. జిల్లా రైతాంగానికి ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, వ్యాపార, ఉద్యోగ రంగాల్లోని వారందరికీ ఈ ఏడాది కలిసిరావాలని ఆయన ఆశీస్సులు అందజేశారు. జిల్లా ప్రజలందరూ ఈ ఉగాది పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022